క్లుప్తంగా

'వసతిగృహాల్లో వేడినీటి సౌకర్యం కల్పించాలి'

భైంసాటౌన్: వసతిగృహాల్లో విద్యార్థులు చన్నీటి స్నానం చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని.. వేడినీటి సౌకర్యం కల్పించాలని బీజేపీ పట్టణ నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు దుప్పట్లు కూడా అందించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌతంపింగ్లే, నాయకులు అనిల్, వెంకటేశ్, దిలీప్, ప్రవీణ్ ఉన్నారు.

పాముకాటుతో ఎద్దు మృతి

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్‌లో రాజన్న ఎద్దు పాముకాటుతో మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. సోమవారం మేత కు వెళ్లిన ఎద్దు.. సాయంత్రం ఇంటికి రాగా మంగళవారం ఉదయం చూసేవరకు ఓ ఎద్దు నురగలు కక్కి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రైతుకు పరి హారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం


ఆలయం వద్ద పూర్వవిద్యార్థులు

సారంగాపూర్: మండలంలోని మలక్‌చించోలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–08లో పదో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పూర్వవిద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు.

'ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు'

తానూరు: మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లు పంచాయతీ కార్యదర్శుల చేత రాయించుకుంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లింగంమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోరిగాంతో పాటు ఇతర గ్రామాల్లో కొందరు ఖాళీ భూములను పంచాయతీ కా ర్యదర్శుల చేత తమ పేరిట రాయించుకున్న ట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. విచారణ జ రిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.

జేఎల్‌గా ఎంపిక


సుధాకర్

నిర్మల్‌ఖిల్లా: దిలావర్‌పూర్ మండలం బన్సపల్లి గ్రామానికి చెందిన పోల సుధాకర్ జూనియర్ లెక్చరర్(జేఎల్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈయన తల్లిదండ్రులు పోల రాజ వ్వ-భీమన్న వ్యవసాయం చేస్తుంటారు. ప్రై వేటు ఉద్యోగానికి రాజీనామా చేసి మూడేళ్లుగా నిర్మల్ గ్రంథాలయంలో పో టీపరీక్షలకు సన్నద్ధమైనట్లు సుధాకర్ తెలిపారు. భార్య మమత, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో కొలువు సాధించినట్లు పేర్కొన్నారు.

'పనుల జాతర' ప్రారంభం

నిర్మల్‌రూరల్: 'పనుల జాతర'కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండలంలోని డ్యాంగాపూర్‌లో పలు అభివృద్ధి పనులను డీఆర్డీవో విజయలక్ష్మి ప్రారంభి ంచారు. రూ.లక్ష 18 వేలతో నిర్మించిన గొ ర్రెల షెడ్డును ప్రారంభించి.. రూ.లక్షతో నిర్మించే రెండు గేదెల షెడ్లకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో నర్సరీని ప్రారంభించారు. జాబ్ కార్డున్న వారికి పనుల జాతర పథకం కింద 100 శాతం సబ్సిడీతో వివిధ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఎంపీడీవో గజానన్, ఏపీవో తుల రామకృష్ణ, ఏపీఎం బోసు తదితరులున్నారు.

కుట్టుమిషన్ శిక్షణ

నిర్మల్‌చైన్‌గేట్: సీఆర్ఎస్ స్కిల్ వర్సిటీ, ఏపీపీసీ నిర్మల్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్‌వారు మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్ కోఆర్డినేటర్ మోతే రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల్గిన మహిళలు పాతఎల్ఐసీ భవనం మూడో అంతస్తులో ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, పాన్‌కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్‌తో ఈనెల 28లోపు హాజరు కావాలని కోరారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందించనున్నట్లు వివరించారు.

వెంకూర్‌లో బోనాల జాతర

కుంటాల: మండలంలోని వెంకూర్‌లో ముత్యాలమ్మ, మహాలక్ష్మి, చాందమహంకాళి, చిలుకలమ్మదేవి ఆలయాల ఐదో వా ర్షి కోత్సవం పురస్కరించుకుని మంగళవారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఇక్కడ మహిళలకు బదులు పురుషులు బోనాలు ఎత్తుకొని ఆలయాలకు వెళ్లడం ఆనవాయితీ. డప్పు, వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు మొనాజీశాస్త్రీ, రాజేందర్ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాజీరావు పటేల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

భారతీయులమైన మేము..

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, వివిధ సంఘాలు, నాయకులు, విద్యార్థులు రాజ్యాంగ పీఠిక చదువుతూ నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులు రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, విధులకు సంబంధించిన మాడ్యూళ్లను విద్యార్థులు ప్రదర్శించారు. నిర్మల్‌లోని ప్రియదర్శినినగర్ పాఠశాలలో డీఈఓ రామారావు, ఖానాపూర్ కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

– సాక్షి నెట్‌వర్క్


తానూరు : ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


సోన్ : లెఫ్ట్ పోచంపాడ్ గురుకులంలో..


లక్ష్మణచాంద: పార్‌పెల్లిలో..


ఖానాపూర్: దిలావర్‌పూర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు


భైంసా సాంఘిక సంక్షేమ గురుకులంలో మాడ్యూళ్లను తిలకిస్తున్న సీఐ గోపీనాథ్


నిర్మల్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాలు

కుంటాల: మండలంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించారు. ఉపాధిహామీ పథకం కింద ఇంకుడుగుంతలు, మేకలషెడ్లు, మట్టి రోడ్లు, నర్సరీ పనులను ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఎంపీడీవో లింబాద్రి, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, ఏపీవో నవీన్, కార్యదర్శులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లెలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. కరిపె రాజ్‌కుమార్, అమంద శ్రీనివాస్, ధర్మరాజు, సంతోష్, బుచ్చన్న ఉన్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంతోపాటు పిప్రి, రాయపూర్‌కాండ్లీ గ్రామాల్లో ఈజీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించారు. లోకేశ్వరం కార్యదర్శి వినయ్‌సాయి, టీఏ శారద, ఎఫ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.

బాసర: మండలంలోని కిర్గుల్(బి)లో మొక్కలు నాటినట్లు పంచాయతీ కార్యదర్శి రామరాజు తెలిపారు. పంచాయతీ, ఉపాధిహామీ సిబ్బంది, మాజీ ఉపసర్పంచ్ సాహెబ్‌రావు పాటిల్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ తదితరులున్నారు.


లోకేశ్వరంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

తానూరు: మండలంతోపాటు పలు గ్రామాల్లో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. బోరిగాం చెరువు సమీపంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సుదర్శన్, ఎంపీవో నసిరుద్దీన్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో శివకుమార్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఏపీఎం గురుచరణ్, సీసీ పొశెట్టి, ఏపీవో శిరీష, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.


లక్ష్మణచాంద : చింతల్‌చాందలో..

లక్ష్మణచాంద: మండలంలోని చింతల్‌చాందలో ఉపాధిహామీ పథకం కింద పశువుల షెడ్డు నిర్మాణానికి ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, అధికారులు భూమిపూజ చేశారు. ఎంపీడీవో రాధ, ఏవో వసంతరావు, ఏపీవో ప్రమీల, ఏపీఎం వాణిశ్రీ, టీఏలు దినేశ్, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉద్యమిస్తేనే హక్కుల పరిరక్షణ సాధ్యం

ఖానాపూర్: ఐకమత్యంతో పనిచేస్తే ప్రజా హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని న్యాయవాదులు అన్నారు. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన నిజామాబాద్ సీనియర్ న్యాయవాది ఖాసీంను.. ఖానాపూర్ న్యాయవాదులు మంగళవారం నిజామాబాద్‌లో కలిసి పరామర్శించారు. న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, రాజశేఖర్, ఆసిఫ్, శివ, సుమిత్, మహ్మద్ తదితరులు ఉన్నారు.

జీవాలకు పీపీఆర్ నివారణ టీకాలు

నర్సాపూర్(జి): గొర్రెలు, మేకల్లో వచ్చే పారుడు రోగం(పీపీఆర్) నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను జీవాలకు వేయించాలని పశు వైద్యాధికారి షేక్ ముక్తార్ కాపరులకు సూచించారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం గొర్రెలు, మేకలకు పారుడు రోగం (పీపీఆర్) నివారణ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. సిబ్బంది రాజశేఖర్, పవన్, లస్మయ్య, భూమన్న, పెంపకందారులు పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

భైంసాటౌన్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, భీంరావు తదితరులున్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రాగి జావ తాగేందుకు మంగళవారం వీడీసీ సభ్యులు గ్లాసులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మల్కాగౌడ్, ఉపాధ్యాయులు దేవేందర్, వినోద్, తాజా మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు రవీందర్‌రెడ్డి, శంకర్ గౌడ్, భూమన్న, గంగాధర్ ఉన్నారు.

'ముదిరాజ్‌లకు పదవులు ఇవ్వాలి'

లక్ష్మణచాంద: ముదిరాజ్‌లకు మరిన్ని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు మాతర్ల హరీశ్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని భీమన్న ఆలయంలో ఇటీవల నియమితులైన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేశ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు వినేశ్ ముదిరాజ్‌ను శాలువాతో సన్మానించారు. ఆ సంఘం గ్రామ అధ్యక్షులు సుంకరి గంగయ్య ముదిరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, ప్రశాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఓటరు తుది జాబితాపై సమావేశం

ఖానాపూర్: స్థానికసంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ఓటరు తుది జాబితాపై మంగళవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్ రావు, సూపరింటెండెంట్ నరసింహస్వామి ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. దయానంద్, స్వప్నిల్‌రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, అఫ్సర్, షఫీ తదితరులు ఉన్నారు.

'విద్యావ్యవస్థను చక్కదిద్దాలి'

నిర్మల్‌టౌన్: ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరి.. మృతిచెందడం బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గంద్రత్ రమేశ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను చక్కదిద్దాలని కోరారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

కుంటాల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్ పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం కుంటాల ఆదర్శ పాఠశాలలో మాట్లాడారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు, కారుణ్య నియామకాలను చేపట్టి, హెల్త్‌కార్డులు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లా కోశాధికారి కురుమె నాగయ్య, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలో 'ఆదర్శ' విద్యార్థులు

కుంటాల: వృత్తి విద్యాకోర్సులో భాగంగా కుంటాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంగళవారం మండలంలోని కల్లూరు సహకార బ్యాంక్‌ను సందర్శించారు. బ్యాంకు లావాదేవీలు, పొదుపు పథకాలు, ఏటీఎం కార్డుల వినియోగం గురించి బ్యాంక్ అధికారులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ సాజిద్, అసిస్టెంట్ మేనేజర్ సుశాంక, సిబ్బంది రమ్య, సౌమ్య, ఆదర్శ ఉపాధ్యాయులు శ్రావణ్, స్రవంతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఉదారత

కడెం: మండలంలోని లింగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ విద్యార్థుల పట్ల ఉదారత చాటుతున్నాడు. 80 మంది పదోతరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సమయంలో వారంలో రెండుసార్లు తన డ్యూటీలో ఉన్న సమయంలో పండ్లు అందిస్తున్నారు.

బాసరలో దొంగతనం

బాసర: బాసరలోని శ్రీవెంకటేశ్వర కాలనీలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. అమ్మవారి ఆలయంలో విధులు నిర్వహించే ప్రసాద్ ఇంట్లో చొరబడిన దొంగలు మూడు బీరువాలు పగలగొట్టి అందులోని రూ.10 వేలు ఎత్తుకెళ్లారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

యువకుడిపై కత్తితో దాడి

నర్సాపూర్(జి): మండలంలోని గుండంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గుండంపల్లి గ్రామానికి చెందిన కొండూరు శ్రీకాంత్, గున్నాల శివప్రసాద్ హైదరాబాద్ వెళ్లేందుకు ఎక్స్‌రోడ్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్నారు. ఎక్స్‌రోడ్డు పక్కన హోటల్ నడుపుతున్న ఈగ వెంకటేశ్, యాటగారి భోజన్న మద్యం మత్తులో.. శ్రీకాంత్‌తో గొడవపడి పరస్పరం అసభ్యపదజాలంతో దూషించుకున్నారు. వెంకటేష్ అతని వద్ద ఉన్న కత్తితో శ్రీకాంత్‌పై దాడి చేయగా ఎడమ చేయికి గాయమైంది. శ్రీకాంత్‌ను నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శ్రీకాంత్ తండ్రి ముత్యం ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు.

ప్రయాణికుల తిప్పలు..



ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దిలావర్‌పూర్, గుండపల్లి గ్రామాల గ్రామస్తులు నిర్మల్-భైంసా ప్రధాన రహదారిపై దిలావర్‌పూర్ బస్టాండ్ సమీపంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపైనే బైఠాయించి వంటావార్పు చేయడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిర్గాపూర్ నుంచి దాదాపు చిట్యాల శివారు వరకు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో చిన్నారులు, మూటలు ఎత్తుకొని పొలాల మీదుగా వెళ్తూ అవస్థలు పడ్డారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

'సింహగర్జన సభకు తరలిరావాలి'

భైంసాటౌన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టే సింహగర్జన సభకు మాలలు తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ తాలూక అధ్యక్షుడు శంకర్ చంద్రే పిలుపునిచ్చారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సింహగర్జన సభ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రసంగిత్ ఆగ్రే, దేవిదాస్ హస్బే, కౌన్సిలర్ గౌతమ్ పింగ్లే, పాండురంగ్ సిరిసాగర్, ముత్యం కాంబ్లే, బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు భుజంగ్‌రావు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలమహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరి ంచారు. దాసరి రాజన్న, నేతశ్యాం, రాజశేఖర్, సతీశ్, అశోక్, శ్రీహరి, గంగాధర్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

మహిళల సంక్షేమమే ధ్యేయం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని పాండ్వపూర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు సబ్సిడీపై పెరటికోళ్లు పంపిణీ చేశారు. ధర్మాజీపేట్ గ్రామంలో కోళ్ల ఫారంషెడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్‌సిలిండర్ తదితర పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీవో అరుణ, ఎంఈవో కవిరాజు, ఏపీఎం రాజారాం, పీఏసీఎస్ చైర్మన్ శైలజరమేశ్‌రావు, కాంగ్రెస్ నాయకులు మల్లేశ్, భూషణ్, రాజు, సీసీలు స్వామి, నర్సయ్య, లింగన్న తదితరులున్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలో వీవోఏ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బొజ్జు భూమిపూజ చేశారు. అనంతరం మున్యాల, దస్తురాబాద్‌లో మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీవో రమేశ్, ఏపీఎం గంగాధర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నాయకులు రమేశ్‌రావ్, వెంకన్న తదితరులున్నారు.


పెరటికోళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు, డీఆర్డీవో

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్‌లో బీటీ రోడ్డు, బాదన్‌కుర్తిలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పీడీ విజయలక్ష్మి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్, ఎంపీడీవో సునీత, తదితరులున్నారు.

హామీలు నెరవేర్చకుండానే విజయోత్సవాలా.?

- ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసారూరల్: ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే విజయోత్సవాలు ఎలా నిర్వహిస్తారని ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని వాటోలి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే విజయోత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం పాఠశాలలో రూ.రెండు లక్షలతో మరుగుదొడ్లు, రూ.2లక్షలతో గ్రామీణ రోడ్డు పనులను ప్రారంభించారు.


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు

కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోజంహుస్సేన్, ఈజీఎస్ ఏపీఓ శివలింగం, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సొలంకి భీంరావు, న్యాయవాది గంగాధర్, సచిన్‌పటేల్, సుష్మారెడ్డి, తాలోడ్ శ్రీనివాస్, అశోక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయండి

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

ఖానాపూర్: ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్(రెవెన్యూ)అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రం, సత్తన్‌పల్లి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రాల్లోని సౌకర్యాలను తెలుసుకున్నారు. తేమశాతం వచ్చిన మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్ని తూకం వేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శివరాజ్ తదితరులున్నారు.


ఖానాపూర్‌లో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, పక్కన సిబ్బంది

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


క్రీడాకారులతో జిల్లా న్యాయమూర్తులు రాధిక, శ్రీనివాస్

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్‌టౌన్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో 20 బీసీ సంక్షేమ పాఠశాలలకు చెందిన 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ , ఖోఖో, రన్నింగ్, డాన్స్ తదితర పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయమూర్తులు రాధిక, శ్రీనివాసులు హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడలతో విద్యార్థులకు ఉపశమనం కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, సహాయ అధికారి సత్యనారాయణ, ఏవో అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


పరిచయం చేసుకుంటున్న అదనపు కలెక్టర్

'ఉపాధి' వేగవంతం చేయాలి

- డీపీవో శ్రీనివాస్

సారంగాపూర్: ఉపాధి హామీ పథకంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి మంజూరు చేసిన పనులు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని బోరిగాం, బీరవెల్లి, తదితర గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణ ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో చేపట్టిన రోడ్లు, ఇంకుడుగుంతలు, పశువుల పాకల నిర్మాణం, నర్సరీ, పండ్లతోటల పెంపకం, రైతుల వ్యక్తిగత పనులు తదితర పనులను 2025 మార్చి 31లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల బిల్లులు అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రమేశ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఎంపీవో అజీజ్ ఖాన్, ఏపీవో లక్ష్మారెడ్డి, ఐకేపీ ఏపీఎం మాధురి, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.


బీరవెల్లిలో భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్

పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని రాజూర ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లను మా అమ్మ- నాన్న ఫౌండేషన్ చెర్మన్ ఆంజనేయులు అందజేశారు. హెచ్ఎం రాజేశ్వర్, నాగభూషన్, సాయి ప్రసాద్, ముత్తగౌడ్, ప్రవీణ్ ఉన్నారు.